క॥ భా[illegible] సుబ్రాజన[illegible]
కోరిన వరమీయవే [illegible] • కోపము మెండా
కారుణ్య [illegible]
నారాయణ కావుమయ్య • సన్నుతి దేవా॥ 45

క॥ శ్రీయు [illegible] లక్ష్మీనాయక
ధీయు [illegible] • [illegible]
[illegible] యువతా [illegible]
మాయ [illegible] మాధవ దేవా॥ 46

క॥ [illegible]
[illegible] • [illegible]
[illegible] విం[illegible]
భూపా [illegible] • [illegible] దేవా॥ 47

క॥ [illegible] విష్ణు [illegible]
[illegible] • [illegible]
[illegible]
[illegible] • [illegible] దేవా॥ 48

క॥ పృథివిని [illegible]
విధికృత [illegible] • [illegible]
మధుర [illegible]
మధుసూదన [illegible] • [illegible] దేవా॥ 49

క॥ నైకుంఠము నగర[illegible]
శ్రీకం[illegible] చేసి[illegible] • సేవితమతి నై
నాకంతమందు నిలువగ
[illegible] త్రి • విక్రమ [illegible]॥ ౬౦

క॥ [illegible] దయా[illegible]
[illegible] ధ్యానంబు [illegible] • [illegible] సేవించ
[illegible]
[illegible] • వామన [illegible] ౬౧

క॥ భావించి [illegible]
[illegible] • [illegible]
[illegible] తెలి[illegible]
సేవించ[illegible] • శ్రీ ధర [illegible] ౬౨

క॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] హృషీకేశ [illegible] ౬౩

క॥ [illegible]
[illegible] • [illegible]
[illegible]
[illegible] పద్మనాభ • [illegible] ౬౪

[illegible]

[illegible]

13702

ఓం.

శ్రీ

వేంకటేశ్వర శతకము

గ్రంథకర్త:
పసం వెంకటనరసింహారావు.

సర్వస్వామ్య సంకలితము.

వాణీముద్రాక్షరశాల, బెజవాడ.
1927

ఓం.

విజ్ఞప్తి.

నేనీ కందశతకము, నాకప్పుడుఁ గలిగిన కేవల భక్త్యావేశమున గానమొనరించినను నాస్వల్పభాషాప్రవేశమునఁ బ్రకటింప సాహసింపకుంటిని. పలుమారులు నాలో నేనీ పద్యములఁ బాడుకొని భగవద్దర్శన భ్రమనానందమునఁ బొందుచుందును. భాషాభ్రంశ విశేషములఁ బాఠకుల కియ్యది ప్రబోధింపలేకున్నను నావేల్పుతోడగు శ్రీ కొండపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామివారి పాద పూజకై యిందు కాధారమగు ఈపద్యకుసుమముల సమర్పించి కృతార్థుఁడ నగుచున్నాను. ఇందలి గుణము మున్నింక సంశోధించి లోకమునకు ప్రార్థించుచు నాకప్పుడు బాంధవ్యమున యొసఁగి మొదటి మనిమిని పద్యముల నాకుఁ బ్రోత్సాహ మొసంగిన శ్రీయుత యిన్నంగి నరసింహశాస్త్రిగారికిని, కాశీనాథుని చే కొందఱు గ్రంథ ముద్రణము నెఱవేర్చుటకు నిప్పుడు గలిగిన గాఢమైన మైత్రిచే సహాయ మొసంగిన శ్రీయుత పాటూరు సత్యనారాయణరావు బహద్దూరుగారికిని నాకృతజ్ఞతా పూర్వక వందనము లర్పించుచున్నాను.

ఇట్లు,

బుధజనవిధేయుఁడు,

వనం వెంకటనరసింహారావు,

సబ్‌రిజిష్ట్రారు.

ఖండవల్లి మొగ్లుటూరు.
30-1-1927.

ఓం

శ్రీ వేంకటేశ్వర శతము.

క॥ శ్రీ వెంకటేశ! నెమ్మది
సేవించుచుఁ గందశతముఁ • జెప్పితినిదె సం
భావింపుము, కనికరమునఁ
గావుము నన్ననవరతము • ఘనముగ దేవా॥ 1

క॥ పేలవము కవనమైనను
నీలీలలనభినుతింప • నేర్వకయున్నన్
లాలింపు మాదరమునఁ గు
చేలుని యటుకుల విధాన • శ్రీధర దేవా॥ 2

క॥ భక్తపరాధీనుఁడవని
భక్తిన్నిన్గొలువగంటి • స్వల్పపుశక్తిన్
రక్తిం గ్రహించి సంసృతి
ముక్తికిఁ దెరవేర్పఱింపు • మురహర దేవా॥ 3

క॥ దిక్కెవరులేని వారికి
దిక్కగుదువు నీవటంచుఁ • దిరమతి నాయీ
కక్కఱితి, కైతకూర్తున్
మక్కువ నీపాలొనర్తు • మనుపుము దేవా॥ 4

క॥ దేవర ! నినుసేవింపఁగ
భావించి, పరిభ్రమించి, పనిచేసితి గడెం
ద్రావన దీక్షాదక్షుని,
నీవైభవ పదముఁ గాంచ • నేరను దేవా॥ 5

క॥ తిరుమలగిరి కేగితి నీ
గురు మహిమ మెరుంగఁ, దేసి • క్లేశనైతిఁ
దరిశించితి నాకశిలపైఁ
దిరుమణిఁ దిరుమార్గములను దీర్చుట దేవా॥ 6

క॥ తిరుపతి యాత్రలఁ దిరిగినఁ
దరుగును విత్తంబు, శక్తి దక్కదు కానన్
గురియుంచికంటి భూగిరి
పురమున నీధార్మిక ప్రభుత్వము దేవా॥ 7

క॥ అంతటఁ దలచితిఁ మనమున
సంతసమున బోవనటకు • సారంబంతే
వింటగ నీవగుపడుటయు
మంతనమునఁ గలుగదంచు • మానితి దేవా॥ 8

క॥ కష్టములఁ బొంది తిరుపతి
నిష్టతనేబోయి నిన్ను నెఱనమ్మిన నా
కష్టములఁ బాపనెంతువొ
కష్టంబులఁ బొందఁ జాలఁ గావుము దేవా॥ 9

క॥ ఇక్కడికె తృప్తిబొందితి
నెక్కడికేగినను రావ • మిదియేయనుచున్
మ్రొక్కెద నిక్కడనుండియె
మక్కువ నన్నాదరించు • మానక దేవా॥ 10

క॥ దేవా! నా పురిచెంతనె
నీవుండువు కాని నేను • నినుసేవింపన్
బోవుటకు చేతఁగాకనె
భావించితిఁ నాత్మఁ మ్రొక్కవలెనని దేవా. 11

క॥ గువ్వల గూండెము కెంతో
దవ్వున నీవున్న నేను • అనివారంగా
నవ్వఁ గులుకు నీదు బింబము
నెవ్వేళలఁ జూడఁబోవ • నెరుగను దేవా. 12

క॥ తిరుపతి గట్టెక్కుట కడు
బరువందురు కాని • ప్రజల భాగ్యముచేతన్
గిరికొద్దిదెక్క కష్టము
తరుగు; నేల్కొండవల్లి • స్థలమున దేవా. 13

క॥ సేవించితి నిన్నచ్చట
గావించితి స్తోత్రపఠనలను • గర్వోన్నతుడన్
నావంటి దుష్టమతులను
నీవే రక్షింపవలయు • నిజముగ దేవా. 14

క॥ సంసార సాగరంబున
హింసలు మానంగలేక • సిరి సౌఖ్యములన్
హంసవలె నీదుచుంటిని
కంసారి! మురాసురారి! • కావుము దేవా. 15

క॥ దేవా! నీచరితంబులు
భావోపవనంబులందు • ప్రతినిస్వనముల్
గావింప మోదమందితి
లేవా రక్షింప తిరుమ • లేశ్వర దేవా. 16

క॥ నారదుఁడఁగాను భక్తి నీఁ
వారక ప్రహ్లాద సదృశ • భక్తుఁడఁగానే
కోరితి నీపదచింతన
తీరుతు నేరీతి తనివి దీరగ దేవా. 17

క॥ అక్రూరుఁడ నేఁగానయ
చక్రాయుధ నిన్నుఁ గొల్వ • జాలమహాత్మా
వక్రత మానక నీదయఁ
సక్రమముగఁగోరి నాడ • చాలదె దేవా। 18

క॥ తప్పక నీ ధ్యానంబును
గొప్పగ నీసేవ భక్తిఁ • గొనియాడుట నా
కెప్పటికిచ్చిన చాలది
అప్పా! శ్రీ వెంకటేశ • హరిహర దేవా। 19

క॥ మెప్పవడయఁ నిను నే
నెప్పటికినిఁ గొల్వఁజాల • నిది నిక్కువమా
తప్పులనెంచకఁ బ్రోచుట
గొప్పతనమిదియెనీకు • గోరితి దేవా॥ 20

క॥ వేలుపువుమాకు నీవని
చాలుగశంఖంబుబొట్టు • చక్రముగొడన్
నీలీలనిడుచు భక్తినిఁ
జాలగఁ దలకించి పూజ • సలుపమె దేవా॥ 21

క॥ తిరుమణి త్రిచూర్ణంబులె
నరుడుగ నీకొసగఁజాల • మైతిమి మేమే
మరుచుగ నీకొఱకే విధి
మరుగక వ్రయపెట్టగలము • దడయక దేవా॥ 22

క॥ ఆపత్తుగలిగినప్పుడె
నీ పట్టు విచారణంబు • నెదగల్గును మా
పాపపుబ్రతుకీరీతిది
కాపాడెదువాఁడ వీవె • కాదే దేవా॥ 23

క॥ సోమరిని దినంబున కొక
జామైనను నిముసమైన • చారిత్రలు నీ
నామముఁ గలిగినవానిని
వేమారుపఠింపలేక వేడెద దేవా॥ 24

క॥ క్రోధుఁడ కామితమత్సర
వ్యాధుఁడ దుర్గతిపరుఁడ • పాపుఁడదురితా
రాధన సంశీలుఁడ నన్
బాధింపక బ్రోవ నీదె • భారము దేవా॥ 25

క॥ బ్రతికెడి ప్రాయంబంతయు
సతతము నీదివ్యభక్తి • సలుపను స్వామీ
హితవులు సేయఁగ నేరను
గతి గనిపెట్టుటయె నీదు • కార్యము దేవా॥ 26

క॥ మొండిగ నీపాలట
దండిగఁ బడినాఁడఁగానఁ దయఁజూడుము లే
కుండిన నిన్నెప్పుడో నే
మొండుగఁ దూషింతుమేర • మీరుచు దేవా॥ 27

క॥ భక్తిగఁ నినుపూజించుట
శక్తి గుదురదంచు నెంచి • సాధుతనంబున్
రక్తిగవిడి నిన్నివిధ
ముక్తికి నిర్బంధపెట్టు • మూర్ఖుఁడఁ దేవా॥ 28

క॥ కరుణించి బ్రోవ బూనుమి
కరణీకము నాదువృత్తి • కలిగినకతనన్
దురితముఁ దొలఁగఁగ నీ పే
రరుదుగ ప్రతివత్సరంబు • వ్రాసెద దేవా॥ 29

క॥ భూగిరిదారి నీవ్వొగ్గిన
రేగటిచేనొక యినాము • తేపులు ఎవ్వ నీ
భోగములకివ్వ నిచ్చుటి
కాగితము నేదు వ్రాయఁ • గలిగితిఁ దేవా॥ 30

క॥ దొరవందురు నిను కొందరు
హరివందురు కొందరిలను • యవతారములన్
ధరియించు విష్ణుమాయలఁ
నరులకు గుర్తింప వశమె • నయముగ దేవా॥ 31

క॥ సురలను రక్షింపంగ న
సురులఁ దునుమాడి ప్రజకు • సద్యము గలుగన్
పరి పరి రూపులఁ దాల్చిన
హరి నారాయణ ముకుంద • హరిహర దేవా॥ 32

క॥ పొగడెద నీనామంబుల
మొగసాటపు లుంచి మమ్ము • బ్రోవగ నిన్నే
ఖగవాహన ఫణివాహన
పగతురఁ బరిమార్చు చక్ర • పాణివి దేవా॥ 33

క॥ వేదముల సోమకాసురు
డాదరమున ముచ్చిలించి • యంబుధిడాగన్
మోదమున ద్రుంచి తెచ్చితి
వీదుచు మత్స్యావతార • మెత్తుచు దేవా॥ 34

క॥ రోమాక్షునిఁ దునుమాడఁగఁ
ధీమంతుఁడవైన కూర్మ • దేహముతోడన్
నీమహిమలెల్లఁ జూపిన
నీముఖ్యచరిత్ర లెంచ • నేర్తుమె దేవా॥ 35

క॥ భూమిని చుట్టఁగఁ జుట్టిన
తామసు హిరణ్యాక్ష దనుజు • ఖండన సేయన్
ప్రేమన్ వరాహరూపము
స్వామివి తాల్చితివిగాదె • చయ్యన దేవా॥ 36

క॥ నరరూపునకుఁ కేవల
పరిపూర్ణమృగేంద్రరూప • భావవిహీన
స్ఫురదుగ్ర నారసింహా
హారి! వైరి హిరణ్యకశిపు • నణచితె దేవా॥ 37

క॥ బలిదానంబుల నాపఁగఁ
వలయు నటించు నెంచి • వామనరూపం
బరగఁ దాల్చియుఁ ద్రొక్కితి
విల నీచోద్యంబు లెన్న • నేరము దేవా॥ 38

క॥ రాజుల క్రౌర్యం బణచఁగఁ
రాజులలో పరశురామ రాజువు నీవై
రాజుల నణచితి వెల్లర
రాజరికము లెంచ తరమె • రయమున దేవా॥ 39

క॥ రక్కసులఁ దునిమి రణమున
మక్కువ రామావతార • మాహాత్మ్యమునన్
జిక్కిన సతివడసెంచితి
వక్కట నీనేర్పులెంచ • నగునే దేవా॥ 40

క॥ మును మామ కంసుఁజంపఁగ
ననుజునితోఁగూడి ప్రజల • నందరిఁదనుపన్
పనిబూనితి, బలరాముఁడ
వనఘా నీబాహుబలము • నలతియె దేవా॥ 41

క॥ ఇద్ధరణి నాస్తికంబున
సిద్ధి వాదంబులాఁగి • సిద్ధులఁ జేయన్
బుద్ధావతారమెత్తి సు
బుద్ధుల నొనరించితీవె • పూజ్యమ దేవా॥ 42

క॥ కల్క్యావతారమెత్తుచుఁ
కలి దుష్టులఁ జెండి శిష్ట • గణములఁ బ్రోవన్
వలసిన భారము ముందిఁకఁ
గలదందురు నీదుపాల • ఘనముగ దేవా॥ 43

క॥ ఆర్తశరణ్యతఁ దనరిన
మూర్తి విబహునామ తేజ • ముఖ్యుఁడవిలలో
పూర్తిగ నీనామంబులఁ
గీర్తించెద మూఢభక్తిఁ • గేశవ దేవా॥ 44

క॥ భారము నీపూజనములు
కోరిన వరమీయవేల • కోపము మెండా
కారుణ్య మెట్లుఁ జూపెదొ
నారాయణ కావుమయ్య • నమ్మితి దేవా॥ 45

క॥ శ్రీయుత లక్ష్మీనాయక
ధీయుత విభవాభిరామ • దీనశరణ్యా
నీ యవతారము లందరి
మాయల నెన్నంగఁ దరమె మాధవ దేవా॥ 46

క॥ గోపవధూజన, సరసా
లాపంబులవేళ, గోవు • లను లాలింపఁగ
ఏపుగ గోవిందా యని
భూపా! నిను బిలచినారు • పూజ్యుని దేవా॥ 47

క॥ చాలఁగ విష్ణుని నమ్మితి
వాలాయముతోడ నాఁడె • వైష్ణవమందె
నీలీల లెల్ల మదిలో
పీలుగఁ ధ్యానించుకొనుచు • వేడెద దేవా॥ 48

క॥ పృథివిని నీ నామంబులు
విధికృతముగ నెల్లజనుల • వీనులవిందై
మధురములై దనరారెడి
మధుసూదన నాకె కొలుత•మనమున దేవా॥ 49

క॥ వైకుంఠము నీ నగరము
శ్రీకంఠుఁడ వీవు దేవ • సేవితమతివై
నాకంతమందు నిలువఁగ
లేకంటివ సుఖములే త్రివిక్రమ దేవా॥ 50

క॥ ఓ పరమాత్మ దయాపర
నీపై ధ్యానంబు నిలుప • నిను సేవింపన్
రూపములనెల్ల నెన్నగ
ప్రాపుగ వశమౌనె నాకు • వామన దేవా॥ 51

క॥ భావించి నాదు దుస్థితి
కావఁగ నీకంటె లేరు • ఘనులీ భువిపై
నావశమైన తెరంగున
సేవించెద శక్తికొలది • శ్రీధర దేవా॥ 52

క॥ కావజనంబుల భూమిని
దేవరకును మించి మేటి • దేవుడుగలడా
ఓ వనజాత దళేక్షణ!
రావె హృషీకేశ బ్రోవ • రాగదె దేవా॥ 53

క॥ సామితెలు పెక్కులున్నవి
భూమిని రక్షించి ప్రజలఁ • బ్రోచిన కథలుం
నీ మహిమఁ దెలిసి వేడితి
ప్రేమించుము పద్మనాభ • ప్రీతిగ దేవా॥ 54

క॥ నీమంబున నిను వేడిన
కామితములు దీర్తువంద్రు • కనికరమిపుడీ
భూమిని భక్తులఁ బ్రోవఁగ
దామోదర దయనుజూడ • తడవే దేవా॥ 55

క॥ వేంకట రమణుఁడవని బిరు
దోంకారము నీదుబీజ • మొప్పఁగ భువిపై
సంకటము లెంచబోకుమ
సంకర్షణ బ్రోవునన్ను • సరసత దేవా॥ 56

క॥ రక్షింతువెల్ల భక్తులఁ
శిక్షింతువు దుష్టజనుల • చెండెదవరులన్
భక్షింతువే పదార్థము
కుక్షింబడ వాసుదేవ • గురుతుగ దేవా॥ 57

క॥ ప్రద్యుమ్న నిన్ను వేడితి
విద్యల జూపంగనేర • విప్రులముఁగాగన్
హృద్యతరంబగు మదితో
సద్యశమగునంచు బ్రోవు • సరగున దేవా॥ 58

క॥ అనిరుద్ధ సిద్ధ తేజము
మనమునఁ దలపోసినిల్పు • మమతగ వేడన్
కనికరమేవిధిఁ జూపెదొ
వనజాక్షరమావినోద • వాసవ దేవా॥ 59

క॥ పురుషోత్తమ నీపైమది
గురుతుగనిడి వేడమాకు • కోర్కెలు కొలతే
మరతువె మమ్ములనెప్పుడు
తరమే; యెన్నగనీదు • తాళి మి దేవా॥ 60

క॥ నీకర్పణంబుఁజేసిన
మాకరములు నీదుపూజ • మానక సేయన్
నీ కరుణ కొంతఁ గల్గునె
సాక నధోక్షజ తలంప జాలిన దేవా॥ 61

క॥ నరసింహాయన మోస్తుతె
దురితములఁ దొలగించి బ్రోవ తొందరబడకన్
పరిపరివిధములఁ భక్తిని
కరములమకుళించివేడ • గాచెద దేవా॥ 62

క॥ విభవముల కాసిముక్తికి
ప్రభువులు పలుపాట్లుబడరు; భక్తుడనేనో
లోభుఁడ దుష్టచరిత్రుఁడ
హా! భరమా, నను బ్రోవు మచ్యుత దేవా॥ 63

క॥ నీపాదసేవఁ జేయగఁ
నేపాపముఁ జెనగాని యెదనమ్మిన చో
పాపాసఁగి గాతువందురు
నాపాపమ దేమొగన జనార్దన దేవా॥ 64

క॥ నోములు నోచియుండగను
కామితములు దీర్చుకొనుటకు ఘనముగ నిన్నున్
ప్రేమించి గొల్వజాలను
స్వామీ యేవిధి యుపేంద్ర సాకెదొ దేవా॥ 65

క॥ నీవర్ణనంబు భక్తుల
భావంబలరారఁ జేయు భవ్యచరిత్రా!
సేవింప నెట్టిమక్కువ
నావలరావింతొ నీవు హరయో దేవా॥ 66

క॥ శ్రీకృష్ణ నిన్ను నీవిధి
ప్రాకటముగ నెల్లపేర్ల వరలుచుమమతన్
నీకృపఁజూపగఁ వేడితి
వ్యాకులతంబాపి కావు మనయము దేవా॥ 67

క॥ వేంకట, విష్ణుపదంబగు
సంకేతనమునకు నీవు సంధినిఁగలుపన్
వేంకటరమణుఁడ వైతివి
సంకటములఁ బాప భక్తజనులకు దేవా॥ 68

క॥ ద్వైతాద్వైత విశిష్టులు
ఖ్యాతిగ నొక దేవు పూజకొనడుటకుగా
నీతీరు వేంకటేశ్వరుఁ
డే తగునని నిల్పుకొనిరి యీశ్వర దేవా॥ 69

క॥ అలివేలు మంగవల్లభ
చలమున చపలంబుఁబూని సాకకనన్నున్
తెలచితివె వేరుమార్గము
కలకాలము వైరముండుఁగాదె దేవా॥ 70

క॥ మహిమేదినైన నిన్నిల
హితవుగ పూజింతురెల్ల • హిందువులే బో
క్షితి నీకు మించు దైవము
సతతము గనుగొనగ మాకు • శక్యమె దేవా॥ 71

క॥ కోర్టులకు వెళ్ళ సాక్ష్యము
పార్టీలను దైవసాక్షి • పలుకుండన నా
కోర్టులు నమ్మగ వేల్పువు
పార్టీలకు నీవె మెండు • భయహర దేవా॥ 72

క॥ రుద్రాకారముఁ దాల్పక
భద్రతఁగూర్పంగ రామ • భద్రుని వలెని
ర్నిద్రకృపాలవాలమది
క్షుద్రులవిడనాశి బ్రోవఁ • జూడుము దేవా॥ 73

క॥ తిరుపతి వెంకటరమణుఁడు
తరుచుగ న్యాయాలంబి • దైవము భువిలో
విరివిగ సాక్ష్యము లిచ్చుట
నెఱుఁగమె సంకోచమును వ • వహింతుమె దేవా॥ 74

క॥ పనివడి నీకొఱకరిగెడి
జనముల శ్రమమంతయొసఁగి • సాన్నిధ్యముకై
చనవుగ నీకడఁజేర్చెదు
అనఘా! భక్తావనా! దయామయ! దేవా॥ 75

క॥ ప్రతిదినము ప్రార్థనంబున
హితవుగ నా పోత • రాజు నీశ్వరుస్తోత్రం
బతిభక్తితోఁ గజేంద్రుని
మతినుడివిన పద్యములని • మరువను దేవా॥ 76

క॥ ఏకేశ్వర ప్రార్థనమున
నీ కర్పణమైన మేను • నినుగొనియాడన్
ప్రాకటదృఢభావంబున
నీ కృతులను బాడుచుంట • నేర్పితి దేవా॥ 77

క॥ నే ముచికుందుఁడ నౌదునె
నీమముతో నిన్నుఁగొల్వ • నేర్పుటకనఘా!
సామజవరదుఁడవందురు
ఆమాటలు నిజమెనన్ను • అరసిన దేవా॥ 78

క॥ విరటుని పురమని భూగిరి
పురమును వాకొందురెపుడు • పూర్వులు నిన్నా
విరటుఁడు నెలకొల్పగ చే
పరితుష్టుఁడవైతివనుచు • బ్రమసిద దేవా॥ 79

క॥ పెండ్లిండ్లు నీదు సన్నిధి
కండ్లకు పండువుగ మెండు • గలుగుచునుండన్
తిండ్లకు భోగములిచ్చెద
విండ్లకు మాంసౌఖ్యములను • నెరుగమె దేవా॥ 80

క॥ మునివర్యులు పూజార్థము
అనయంబు నిశాసమయ • మందే రాకల్
జను లే దినమును దర్శన
ఘనభాగ్యతఁదనీయ నీవు • గలుగుటె దేవా॥ 81

క॥ ప్రతివత్సరంబు నుత్సవ
మతిభక్తిని ప్రజలుసల్పు • టాచారం బే
క్షితి మాకు కండ్లపండువు
హితవుగ నొనరించుచుండె • దెప్పుడు దేవా॥ 82

క॥ మడిమాన్యంబుల కొన్నిటిఁ
బుడమిని పాలించు పూర్వ • భూపతులీయన్
ఇడుములు లేకనె యర్చకు
లిడుచుందురు పూజనముల • నింపుగ దేవా॥ 83

క॥ ఊరికి తూర్పుగ కొంచెము
దూరము గిరిపైన నీవు • దొరవై నిలువన్
వారక నెడతెగ కెప్పుడు
నీరుండెడి వాగుబారవేరదె దేవా॥ 84

కం॥ ఎండాకాలమునందున
దండిగ పశుజాలమునకు • దాపగు ప్రజలా
కొండ సమీపము నీరము
లుండగ ద్రాగించుకొందు రొక్కట దేవా॥ 85

క॥ వరిపంట నీటికట్టును
గిరివద్దనె వాగు నీటికేర్పడియుండన్
తిరిగెడి జనముల కచ్చట
నరుదేనానందమంద • హాయిగ దేవా॥ 86

క॥ గుడియును ప్రాకారంబులు
కడు పూర్వపు చిహ్నములను • కట్టడములున్నై
మడులును మాన్యములుండగ
పుడమిని పాంశుభక్త • పోషక దేవా॥ 87

క॥ కొండననీవుందువుగద
మెండుగ భయపడగనేల • మేలవు గాదే
దండిమనోధైర్యంబగు
యుండని భక్తాళిని శల • నోపమి దేవా॥ 88

క॥ వర్తకుడవు నీదొరతన
వర్తనమున లాభమొదవ • బడకే విధిచేన్
వర్తనము సలుపజాలదు
కర్తవుకాగలవు భువిని • ఘనముగ దేవా॥ 89

క॥ ంచము చ్చినఁగానీ
కొంచెము దయరాదు నీవు • కొంచెడు రీతిన్
మించెడు ధనమీయఁగలే
కెంచెద దయజూడు వెంకటేశ్వర దేవా॥ 90

క॥ భక్తగుదురదు ధనంబవ
శక్తిగలుగనట్టి నన్ను • సాకుచుపిదవర్గ
ముక్తి నొసంగుమటంచని
వ్యక్తిగ నిర్బంధపెట్టి • బడసెద దేవా॥ 91

క॥ వేడను ధనము నుపంటల
వేడను కనకంబునీయ • వేయనినిన్నుఁగ
వేడెద ముక్తినొసంగఁగ
వేడెద నీపైనభక్తి • విడువక దేవా॥ 9

క॥ పాపములఁజేయ వెరువను
కోపము మానరగలేను • కోర్కెలుమెండై
నీపద చింతన మరతున్
ఓపరమాత్మా దయజూడ • వో! మది దేవా॥ 93

క॥ క్షమియించినాడు తప్పుల
నెమదాసుఁడుఁబెట్ట పెక్కు • దండముఁ విగో
భ్రమగక్కి బ్రోవనెంచుమి
సమయముగ నీభక్తకోటి • సముఁడని దేవా॥ 94

క॥ సంసారమందు మెలఁగుచు
సంసారపు బాధలందు • చపలతనుండక్
సంసారి చిక్కితే యగ
సంసారివి గావె నీవు • సమముగ దేవా॥ 95

క॥ వీలైన తరుణమందున
నీలీలఁ దలచి సతి పెద • నీవిధిస్తోత్రం
బేలుము నను గావుమ మరి
జాలిని బ్రసరించికరుణ • జూపుచు దేవా॥ 96

క॥ అల వేలు మంగతల్లిని
బలిమిని ప్రార్థించివేఁడ • బడసెదతనయుం
డలబుద్ధి హీనుఁడైనను
నలుగను, దయఁజూచుతల్లి • యనుచును దేవా॥ 97

క॥ భావమును నిల్పజాలను
కావవె నన్ననుచు ముక్తి • కంఠము తోడన్
నే వెఱపుమాని వేడితి
నీవిక రక్షింతువెల్లొ • నేర్పుగ దేవా॥ 98

క॥ దురితముల పెక్కుఁజేసితి
కరుణను బ్రసరింపజేసి • కాపాడవెల్లా
పరిపరి విధములనెంచక
కరుణాకర వేంకటేశ • గావుము దేవా॥ 99

క॥ హరివన్న హరుఁడవన్నను
నరులకె భేదంబుగాని • న్యాయార్థివినై
మఱిపెమునఁ బ్రోవనెంతువు
కరుణాకర భక్తజనుల గాంచిన దేవా॥ 100

క॥ దూరపు వాఁడనుగానుగ
వారకభూగిరి పురాన • వాసించిరి మా
పూరువులు నీదుసన్నిధి
జేరను మఃత్రాత యిటకు • స్థిరముగ దేవా॥ 101

క॥ నీవాఁడనౌట చేతను
భావంబున గురుతు • గల్గి వాంఛలుదీరన్
బ్రోవ సమర్థుఁడవౌదని
సేవించితి నిన్నినాళ్ళు • శ్రీహరి దేవా॥

క॥ వెనవంశ సంభవుండయి
ఘనుఁడగు నరసింహరాయు • కగ్రజానయుం
డన బడిన లక్ష్మరాయుని
తనయుఁడ నరసింహరాయు • దయగొను దేవా॥ 103

క॥ దుర్మతి సంవత్సరమున
కర్మము క్కొలకు నిట్టి • కైతనునీకున్
నిర్మలమనమున జెప్పితి
ధర్మంబుగ వెంకటేశ • దయగొను దేవా॥ 140

సమాప్తము.

నిజాంరాష్ట్రాంధ్ర సోదరులారా!

ఎంతకాలము మీరు భాషాసేవకు వెనుకబడియుండెదరు.
కృషీప్రచారిణీ గ్రంథమాలకు చందాదారులుగండు

రాబోవునమూల్య గ్రంథకుసుమములు అద్వితీయములు, అతిమనోహరములు.

ఝాన్సీ(త్రకాలము) హిందూర్యాలు గ్రంథకర్త-మ.రా.శ్రీ. మాడపాటి హనుమంతరావుగారు, హైకోర్టు వకీలు.

శశికళ:-గ్రంథకర్త-మ. రా. శ్రీ. పూసుకూరు సత్యనారాయణరావు బహద్దరుగారు.

పద్మినీ గాయి:-గ్రంథకర్త-మ. రా. శ్రీ. వనం వెంకట నరసింహారావుగారు.

జర్మనీ యుద్ధము (నాటకము) బ్రహ్మశ్రీ శతావధాని జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు.

గ్రంథమాల.

సంపాదకులు·

పువ్వాడ వెంకటప్పయ్య,

సూర్యాపేట,

బ్రిటిషు పోస్టు, నకరెకల్లు.

వలయువారు—వనం వేంకట నరసింహారావు,

గువ్వలగూడెము, నేలకొండపల్లిపోస్టు,

కంభంతాలూకా. నైజాం.

అని వ్రాసిన యుచితముగ బడయగలరు.

13762